ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 24.06.2026 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఎస్.ఐ.ఆర్ అవగాహన కార్యక్రమంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాయకులను హెచ్చరించారు.

2. తెలంగాణ పాలన కేవలం కొద్దిమంది కోసమే కాదని, ప్రతి ఒక్కరి సంక్షేమం కోసమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

3. ప్రభుత్వ వైఫల్యాల కారణంగా ప్రజలు తిరిగి కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు అన్నారు.

4. రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే మోడల్ సిటీగా నల్గొండ పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

------------------------------

**SIR**

ఎస్.ఐ.ఆర్ అవగాహన కార్యక్రమాన్ని చురుగ్గా అమలు చేయడంలో విఫలమైతే, పదవుల నుంచి తొలగించడంతో పాటు కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాయకులను హెచ్చరించారు. ఓటర్ల జాబితా నుండి ఓట్ల తొలగింపునకు ఆస్కారం ఉన్నట్లు వచ్చిన నివేదికల నేపథ్యంలో, పార్టీ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు మరియు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు పది రోజుల గడువు విధించారు. జూమ్ సమావేశంలో మాట్లాడిన రేవంత్ రెడ్డి, పేద ప్రజల ఓటు హక్కును కాపాడటం అత్యంత కీలకమని, ఓట్లు కోల్పోతే వారి సంక్షేమ పథకాల పత్రాలు కూడా ప్రమాదంలో పడే అవకాశం

ఉందన్నారు . అర్హులైన ఓటర్లను రక్షించేందుకు వెంటనే ముమ్మర ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని నాయకులను, గ్రామ సర్పంచులను ఆదేశించారు

**PTC/HYD**

-----------------------------------

**BHATTI**

తెలంగాణ పాలన కేవలం కొద్దిమంది కోసమే కాకుండా, నాలుగు కోట్ల మంది పౌరుల సంక్షేమంపైనే దృష్టి కేంద్రీకరిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వైరాలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఓటర్ల సవరణ ప్రచారంలో కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో జరిగినట్లుగానే, ఇక్కడ కూడా అర్హులైన ఓట్లను తొలగించడానికి ఆధునిక సాంకేతికతను, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**PTC/KMM**

------------------------------------

**JUPALLY**

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా గంట్రావుపల్లి, చెన్నపురావుపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తొలి విడతలో 22వేల 500 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 4లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3వేల 500 చొప్పున ఇండ్లు కేటాయించినట్లు తెలిపారు.

**PTC/NGKL**

--------------------------------

**KOMATIREDDY**

నల్గొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే మోడల్ సిటీగా తీర్చిదిద్దుతామని రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కోటి 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న నల్గొండ ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ, ఆధునికీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. బస్టాండ్ విస్తరణలో భాగంగా కొత్త కౌంటర్లు, వెయిటింగ్ గార్డెన్, బాత్రూములు, టాయిలెట్లు, ఆధునిక ప్లాట్‌ఫారాలు ఏర్పాటు కోసం అదనంగా మరో 5 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు.. నల్లగొండ ప్రజల అవసరాల కోసం కొత్తగా ప్రవేశ పెట్టిన 2 సిటీ బస్సులను కూడా మంత్రి ప్రారంభించారు.

**PTC/NLG**

---------------------------------

**PONNAM**

తెలంగాణ రాష్ట్రానికి తగినంత యూరియా సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఒకవేళ యూరియా కొరత ఏర్పడితే కాంగ్రెస్ నాయకులు బీజేపీ నేతల ఇళ్ల ముందు ధర్నాలు చేస్తారని హెచ్చరించారు. రాష్ట్రంలో బీజేపీ పాలన లేనందువల్ల కేంద్రం, తెలంగాణపై వివక్ష చూపిస్తున్నారని ఆరోపిస్తూ, తెలంగాణకు సరైన కేటాయింపులు జరిగేలా చూడాలని ఆయన బీజేపీ ఎంపీలను కోరారు. ఉచిత విద్యుత్, గృహ నిర్మాణం వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేస్తోందని, కొత్త సంక్షేమ ప్రయోజనాలకు ప్రణాళిక చేస్తోందన్నారు.

**PTC/HYD**

--------------------------

**RUN**

ములుగు ప్రభుత్వ హైస్కూల్ మైదానంలో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ, భారత ఒలింపిక్ సంఘం, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఒలింపిక్ డే రన్ 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు,ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ లతో కలిసి ముఖ్య

అతిథిగా హాజరై క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లా మారుమూల ప్రాంతం అయినప్పటికీ క్రీడా రంగంలో ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో గుర్తింపు పొందుతోందన్నారు.

**S/B - SEETHAKKA**

**PTC/MLG**

---------------------------

**SANGAREDDY**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రంలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026 కార్యక్రమం ఈనెల 25 నుంచి జరుగుతుందని సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఈ నెల 25 నుంచి జులై 24 2026 వరకు జిల్లాలో ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తారని, ప్రజలు వారికి అవసరమైన సమాచారం అందించి సహకరించాలని కోరారు.

**పీటీసీ – సంగారెడ్డి**

-------------------------------

**KTR**

ప్రభుత్వ సర్వతోముఖ వైఫల్యాల కారణంగా ప్రజలు ఇప్పుడు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు అన్నారు.

సత్తుపల్లిలో జరిగిన ఒక సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పించారు. జర్నలిస్టుల గుర్తింపు కార్డులను నిర్లక్ష్యం చేయడం, పంట రుణాల మాఫీలో విఫలం, రైతు బంధు నిలిపివేయడం,వరి ధాన్యానికి బోనస్‌లను పరిమితం చేయడం వంటి చర్యల ద్వారా అధికార పార్టీ ప్రజలను వంచిస్తోందని ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ప్రభుత్వం 8 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేస్తూ, స్థానిక మంత్రులు భారీ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు.

**PTC/KMM**

--------------------------------

**డీకే అరుణ**

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోందని మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అన్నారు. నారాయణపేట జిల్లా కిష్టాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.....

**బైట్ – డీకే అరుణ**

**పీటీసీ – మహబూబ్ నగర్**

--------------------------------

**HARISH RAO**

కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా చేపడుతున్న తుంగభద్ర ప్రాజెక్టులను వ్యతిరేకించాలని కోరుతూ మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఈ ప్రాజెక్టుల వల్ల రాజోలిబండ డైవర్షన్ స్కీమ్, తుమ్మిళ్ళ, భీమా వ్యవస్థలు దెబ్బతింటాయని, తద్వారా పాలమూరు వ్యవసాయ ప్రయోజనాలకు  విఘాతం కలుగుతుందని పేర్కొన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం అనుమతి కోసం రాష్ట్ర నీటి హక్కులను తాకట్టు పెట్టేలా రహస్య ఒప్పందం జరిగిందని ఆరోపిస్తూ, బచావత్ ట్రిబ్యునల్ తీర్పును ఉల్లంఘిస్తూ ఎగువన జరుగుతున్న నిర్మాణాలపై ప్రభుత్వం మౌనం వహించడాన్ని ఆయన విమర్శించారు.

**PTC/HYD**

-------------------------------------

**GADWAL**

జోగులాంబ గద్వాల జిల్లాలో 30 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులకు బీపీ, షుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్‌లకు సంబంధించిన ఇంటింటి ధృవీకరణ  ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మహమ్మద్ అస్గర్ అలీ, ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. వైద్యాధికారులు, సిబ్బందితో కలిసి ఆరోగ్య సూచికలను సమీక్షించిన ఆయన,

ఈ నెల 28 నుండి ప్రారంభం కానున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదేళ్లలోపు పిల్లలందరికీ వంద శాతం పోలియో చుక్కలు అందేలా చూడాలని తెలిపారు.

**PTC/JGWL**

-------------------------------------

**SIDDIPET**

2036లో ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షకు అనుగుణంగా క్రీడాకారులు పట్టుదలతో సిద్ధం కావాలని ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు. సిద్దిపేటలో ఒలింపిక్ రన్‌ను జెండా ఊపి ప్రారంభించిన అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. జాతీయ సమైక్యతను, క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్న స్థానిక ఒలింపిక్ అసోసియేషన్‌ను అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు.

**పీటీసీ - సిద్దిపేట**

------------------------------

**COMPANSATION**

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని భూసేకరణలో వారికి న్యాయమైన పరిహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఈ రోజు అడ్డగూడూరు మండలం రేపాక గ్రామ శివారులో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన 10 మంది రైతులకు ఎకరానికి 12 లక్షల రూపాయల చొప్పున పరిహార చెక్కులను ఎమ్మెల్యే మందుల సామేల్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అందజేశారు.

**PTC/YB**

---------------------------------------

**MAHABUBABAD**

మహబూబాబాద్ జిల్లాలో ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కోరారు. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకర్లతో నిర్వహించిన జిల్లాస్థాయి సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల

పంట రుణాలు, విద్యా రుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాలు, ఇతర బ్యాంకింగ్ సేవల పురోగతిని సమీక్షించారు.

**STRINGER/MBBD**

------------------------------

**నిజామాబాద్**

మత్తుతో స్నేహం, మరణంతో సమానమని.. యువత సన్మార్గంలో నడిచినప్పుడే దేశ భవిష్యత్తు బాగుంటుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. బోధన్‌లో నిర్వహించిన మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. 'డ్రగ్స్ రహిత నిజామాబాద్' లక్ష్యంగా అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**పీటీసీ - నిజామాబాద్**

---------------------------------

**జనగామ**

ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పారదర్శకత, నాణ్యత ఉండేలా అధికారులు కృషి చేయాలని గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్ అన్నారు. ఈరోజు జిల్లాలోని లింగాల ఘనపురం మండలం నెల్లుట్ల గ్రామంలో, జనగామ మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్ క్షేత్రస్థాయిలో పర్యటించారు.

**పీటీసీ - జనగామ**

-----------------------------



**SIR:** Chief Minister A Revanth Reddy has warned party leaders of strict action, including replacement, if they fail to actively implement the SIR campaign. Following reports of negligence and potential voter list deletions, he issued a strict ten-day deadline for Ministers, MLAs, MPs, and constituency in-charges to

execute party directives. During a Zoom meeting, Reddy emphasized that safeguarding the voting rights of the poor is critical, as losing votes could jeopardize their essential welfare documentation. He urged all leaders and village sarpanches to immediately organize intensive awareness campaigns to protect genuine voters. PTC/HYD 9

**BHATTI:** Deputy Chief Minister Bhatti Vikramarka declared that Telangana's governance focuses on all forty million citizens rather than a select few. Speaking in Wyra, he urged Congress workers to remain vigilant during the Special Intensive Revision voter campaign, warning that advanced technology and artificial intelligence could be misused to delete genuine votes, similar to patterns seen in Bihar and West Bengal. He highlighted that despite inheriting massive debts costing seventy-six thousand crore rupees annually, the government continues prioritizing welfare schemes, including free electricity and support for women.PTC/KMM 8

**HARISH RAO:** Former Minister Harish Rao wrote to Chief Minister Revanth Reddy demanding opposition to Karnataka's unauthorized Tungabhadra projects. He claimed these projects threaten the Rajolibanda Diversion Scheme, Tummilla, and Bhima systems, undermining Palamuru’s agricultural interests. Alleging that a secret pact bartered state water rights for a Kodangal lift permit, he criticized the government's silence on upstream constructions that violate the Bachawat Tribunal. Rao demanded immediate official complaints to central authorities or legal action to safeguard Telangana's vital water share.PTC/HYD 8

**KTR:** BRS Working President KTR criticized the Congress government at a Sathupally meeting, claiming citizens now desire KCR's return due to widespread governance failures. He accused the ruling party of neglecting journalists' accreditations, failing on crop loan waivers, cutting Rythu Bandhu, and restricting paddy bonuses. KTR highlighted BRS's Rs 8,000 crore spending on the Sitarama project and alleged massive corruption by local ministers. He urged cadre to actively drive the digital BRS membership drive and safeguard voter enrollments during the SIR campaign. PTC/ KMM 8

**AMIT SHAH:** Union Home Minister Amit Shah will chair the tenth apex-level meeting of the Narco-Coordination Centre in New Delhi to review and strengthen drug enforcement efforts with central and state representatives. During the event organized by the Narcotics Control Bureau, Shah will release the Vision Document on Narcotics Control 2026-2029. This comprehensive roadmap outlines coordinated strategies for supply and demand reduction, rehabilitation, and tackling emerging threats like synthetic drugs and darknet trafficking across the nation. NSD 7

**TEHRAN:** The Indian Embassy in Tehran issued a revised advisory noting the improving security situation in Iran, yet still cautioned citizens to avoid non-essential travel. Indian nationals residing in or visiting Iran are advised to exercise high vigilance, monitor local developments via credible sources, and register with the embassy immediately. For assistance, the embassy can be reached through email at cons.tehran@mea.gov.in or via emergency helplines including +989128109115, +989128109109, +989128109102, and +989932179359. NSD7

**PIYUSH:** Union Commerce and Industry Minister Piyush Goyal has concluded a series of meetings with US trade representative Ambassador Jamieson Greer and

his delegation this morning. In a social media post, Mr Goyal said that they reviewed progress of the ongoing India-U.S. trade discussions and explored avenues to further deepen economic partnership between both countries. He also appreciated Ambassador Greer's leadership and the sustained efforts of both teams in advancing the discussions in a constructive and forward-looking manner. NSD7



**KASHMIR:** India strongly objected to Pakistan raising the Kashmir issue at a United Nations forum, accusing Islamabad of politicising the platform and also slammed it for misusing its position as co-chair instead of being unbiased, as behooves the position. The remarks were made by India's Permanent Representative to the UN in New York, P Harish, in response to comments by Pakistan's Permanent Representative, Asim Iftikhar Ahmad. Responding to Pakistan's intervention, Mr. Harish criticised the conduct of the co-chair and reiterated India's long-standing position on Jammu and Kashmir. He added that Union Territory of Jammu and Kashmir is a matter strictly internal to India. The Indian envoy also spoke about the ongoing review of UN mandates under the UN-80 framework, which aims to improve efficiency across the organisation. NSD 11

**MAHABUBABAD:** Mahabubabad District Collector Sneha Sabarish urged bankers to fully cooperate in achieving government targets during a review meeting. She noted that the district surpassed its annual credit plan target for the 2025-26 financial year, achieving 100.47 percent by March 2026. However, she emphasized improving agricultural loans and urged banks to support housing, tribal areas, and green energy initiatives. STRINGER/MBBD 6

**JUPALLY:** Tourism and Culture Minister Jupally Krishna Rao announced that the Congress government will provide Indiramma houses to every eligible poor family, regardless of politics, caste, or religion. Speaking at housewarming ceremonies in

Nagarkurnool district, he stated that the government spends five lakh rupees per house. Following the initial phase of four and a half lakh homes, a second phase targeting two and a half lakh more homes across constituencies has been launched to fulfill the housing dreams of the underprivileged. PTC/NGKL 7

**GADWAL:** District Medical and Health Officer Mohammed Asghar Ali directed health staff in Jogulamba Gadwal district to timely complete the door-to-door validation of BP, sugar, and cancer screenings for individuals aged thirty and above. Reviewing health indicators with medical officers and staff, he also emphasized ensuring full coverage for children aged zero to five during the upcoming Pulse Polio drive starting June 28. He urged coordinated efforts to position the district first in achieving these healthcare targets. PTC/J.GWL 7



**RUN:** The Olympic Day Run 2026 was celebrated at the Mulugu Government High School grounds, organized by the International Olympic Committee, Indian Olympic Association, and Telangana Olympic Association. Minister Danasari Anasuya Seethakka, alongside District Collector Borkhade Hemant Sahadeorao and SP Gaush Alam, inaugurated the event by lighting the sports torch. Minister Seethakka noted that despite its remoteness, Mulugu produces exceptional athletes who excel nationally and internationally, and announced a four crore rupee sanction for a new athletic stadium.**Byte**: Seetakka in (Telugu) PTC/MLG 8

**COMPENSATION:** Tungaturthi MLA Mandula Samuel stated that the government is ensuring fair compensation for farmers during land acquisition to protect their welfare. Alongside District Collector Anurag Jayanthi, the MLA distributed compensation checks worth twelve lakh rupees per acre to ten farmers who surrendered their lands for an industrial park in Repaka, Addagudur mandal. While the initial payout was only six lakh rupees per acre, the administration

proactively doubled the amount to safeguard livelihoods and completed the process swiftly through public hearings. PTC/ YB 8

**PONNAM:** Minister Ponnam Prabhakar stated that the Central Government is responsible for supplying adequate urea to Telangana, warning that Congress leaders will protest outside BJP leaders' homes if shortages occur. He urged BJP MPs to ensure proper allocations, alleging discrimination because the state is not under BJP rule. Prabhakar also noted that the state is distributing quality seeds, planning new welfare benefits, and finalizing beneficiaries for two lakh fresh pensions alongside implementing welfare programs like free electricity and housing. PTC/HYD 7

**KOMATIREDDY:** Roads, Buildings, and Cinematography Minister Komatireddy Venkat Reddy pledged to develop Nalgonda into a model city for the state. He laid the foundation stone for the expansion and modernization of the Nalgonda RTC bus stand, a project initially costing 1.20 crore rupees, with an additional 5 crore rupees allocated for advanced amenities like waiting gardens and modern platforms. The Minister also launched new city buses for local routes and announced the establishment of a petrol pump and Indiramma Mahila Shakti canteen managed by local women's groups. PTC/NLG 8



**SANGAREDDY:** Sangareddy District Collector Prateek Jain announced that the Special Intensive Revision (SIR)-2026 voter program will commence on June 25 to ensure an accurate and transparent electoral roll. Booth Level Officers will conduct a door-to-door survey until July 24, 2026, to verify details, make corrections, and enroll new young voters, requiring public and political cooperation. PTC/SR 5

**SIDDIPET:** Member of Parliament Raghunandan Rao called on athletes to prepare diligently in line with Prime Minister Narendra Modi's vision for India to host the Olympics in 2036. Flagging off the Olympic Run in Siddipet, the MP praised the local Olympic association for promoting national unity and

sportsmanship. He urged parents, teachers, and officials to prioritize physical and mental development by encouraging children to pursue sports with the same importance given to academics. PTC/ SDPT 7

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy warns leaders with strict action over negligence in SIR Campaign.
2. Telangana Governance for all citizens, not a select few: Deputy Chief Minister Bhatti Vikramarka.
3. Widespread Governance failures have citizens demanding KCR's return, claims BRS Working President KTR.
4. Union Home Minister Amit Shah to chair 10th apex-level NCORD meeting to strengthen Anti-Drug Enforcement.

**ORDER**

SIR – BHATTI – JUPALLY – KOMMATIREDDY – PONNAM – SANGAREDDY -

**BREAK**

KTR - AMIT SHAH – HARISH RAO – MAHABUBABAD – GADWAL – SIDDIPET - RUN – COMPENSATION – PIYUSH – TEHRAN – KASHMIR -

OTHER ITEMS IF ANY….